**శక్తికాంత దాస్**
ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి ఏ+ గ్రేడ్‌ను పొందారు. ప్రపంచ ఆర్థిక మ్యాగజైన్ ఈ రేటింగ్‌లను ఇస్తుంది. డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెట్టెల్ థామ్సెన్, స్విట్జర్లాండ్‌కు చెందిన థామస్ జోర్డాన్ కూడా ఈ ర్యాంకును పొందారు.

**పుట్టుస్వామి:** న్యాయవాది పుట్టుస్వామి మరణించారు. గోప్యత అంశంపై 2017లో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గోప్యత అనేది ప్రాథమిక హక్కు అని తీర్పు చెప్పింది.

గ్రూప్స్ ప్రత్యేకం
బయాలజీ

# బంగారం నిల్వలకు జీవ సూచిక మొక్క ఏది?



1. చీమల గురించిన అధ్యయనాన్ని ఏమంటారు?
1) మిర్మికాలజీ 2) ఎంటమాలజీ
3) లెపిడాప్టెరాలజీ 4) ఒఫియురాలజీ

2. పిచ్చుక ఏ రాష్ట్ర పక్షి?
1) అసోం 2) బీహార్
3) గోవా 4) గుజరాత్

3. వాసనను గ్రహించే గుణం అధికంగా ఉన్న పక్షి?
1) కివీ 2) రామచిలుక
3) పెంగ్విన్ 4) నెమలి

4. పక్షుల్లోని ఊపిరితిత్తుల్లోని వాయు కోశాల సంఖ్య?
1) 9 2) 10 3) 11 4) 12

5. పక్షులల్లో శబ్దాన్ని ఉత్పత్తి చేసేది?
1) వాయునాళం 2) స్వరపేటిక
3) శబ్దిని 4) నాసికలు

6. పక్షుల విసర్జక పదార్థం?
1) యూరికామ్లం 2) యూరియా
3) అమ్మోనియా 4) పైవన్నీ

7. మొక్క ఏ భాగం నుంచి గంజాయి లభిస్తుంది?
1) తాజా పత్రాలు 2) ఎండిన పత్రాలు
3) తాజా వేర్లు, లేత కాండాలు
4) పుష్పాలు

8. కిణ్వన పానీయం కానిది?
1) బీరు 2) వైన్
3) బ్రాందీ 4) పైవన్నీ

9. బీరు, వైన్ అనేవి?
1) కిణ్వన పానీయాలు
2) స్వేదన పానీయాలు
3) ఆల్కహాల్ రహిత పానీయాలు
4) ఏదీ కాదు

10. విస్కీ, రమ్, బ్రాందీ అనేవి?
1) స్వేదన పానీయాలు
2) కిణ్వన పానీయాలు
3) ఆల్కహాల్ రహిత పానీయాలు
4) ఏదీ కాదు

11. గోధుమ గుజ్జు నుంచి తయారు చేసే స్వేదన పానీయం?
1) వోడ్కా 2) ఫెని (Feni)
3) బ్రాందీ 4) రమ్

12. మొక్కలోని ఏ భాగం నుంచి ఇంగువ లభిస్తుంది?
1) ఫలం 2) పత్రం
3) కాండం 4) వేరు

13. పూర్తి దేశీయ పట్టు రకం పేరు?
1) మల్బరీ 2) ఓక్
3) ముగా 4) టస్సార్

14. చర్మం నుంచి తోలును తయారు చేసే పద్ధతి?
1) డిబీకింగ్ 2) కానింగ్
3) టానింగ్ 4) డబ్బింగ్

15. కకూన్‌ల నుంచి పట్టు దారాన్ని వేరు చేయడాన్ని ఏమంటారు?
1) రేరింగ్ 2) కాప్చరింగ్
3) రీలింగ్ 4) సిల్కింగ్

16. ఎగిరే కప్ప అని దేన్ని అంటారు?
1) రాకోఫోరస్ 2) సైరస్
3) అలైటిస్ 4) రానా

17. మనిషి తర్వాత అత్యంత తెలివైన జంతువు?
1) చింపాంజీ 2) డాల్ఫిన్
3) కోతి 4) ఒరాంగుటాన్

18. హిస్సింగ్ శబ్దాన్ని తోక ద్వారా చేసే సర్పం?
1) కింగ్ కోబ్రా 2) రాటిల్ స్నేక్
3) వైపర్ 4) నాజానాజా

19. కింది వాటిలో పుష్పించే మొక్కలు?
1) టెరిడోఫైటా 2) వివృత బీజాలు
3) బ్రయోఫైటా 4) థాలోఫైటా

20. శైవలాలు, శిలీంధ్రాలు వేటిలో భాగం?
1) థాలోఫైటా 2) బ్రయోఫైటా
3) టెరిడోఫైటా 4) ఏదీ కాదు

21. వృక్ష రాజ్యపు సరీసృపాలు అని వేటినంటారు?
1) థాలోఫైటా 2) బ్రయోఫైటా
3) టెరిడోఫైటా 4) పైవన్నీ

22. మొదటి విత్తన మొక్కలు?
1) ఆవృత బీజాలు 2) వివృత బీజాలు
3) టెరిడోఫైటా 4) బ్రయోఫైటా

23. ఫెర్న్ మొక్కలు అనేవి?
1) బ్రయోఫైటాలు 2) టెరిడోఫైటాలు
3) ఆవృత బీజాలు 4) వివృత బీజాలు

24. మొక్కలన్నింటిలో ఉన్నతమైనవి?
1) ఆవృత బీజాలు 2) థాలోఫైటా
3) వివృత బీజాలు 4) బ్రయోఫైటా

25. ముత్యపు చిప్పల పరిశ్రమకు హాని చేసే స్పంజిక?
1) యూస్పాంజియ 2) యూప్లెక్టెల్లా
3) స్పాంజిలా 4) క్లయోనా

26. దోమ డింబకం పేరు?
1) నింఫ్ 2) రిగ్లర్
3) గ్రబ్ 4) మాగట్

27. జీవసందీప్తిని ప్రదర్శించే జంతువు?
1) పలాలో పురుగు 2) పైరోజోమా
3) నాక్టిల్యూకా 4) పైవన్నీ

28. ప్రత్యావర్తక రక్త ప్రసరణ వ్యవస్థను కలిగిన జంతువులు?
1) హెమీకార్డేటా 2) యూరోకార్డేటా
3) సెఫలోకార్డేటా 4) పైవన్నీ

29. తిరోగామిత రూపవిక్రియను ప్రదర్శించే జంతువులు?
1) హెమీకార్డేటా 2) యూరోకార్డేటా
3) సెఫలోకార్డేటా 4) పైవన్నీ

30. రెక్కలు లేని కీటకం అని దేన్ని పిలవవచ్చు?
1) లెపిస్మా 2) టెరిడో
3) లెపిస్కో 4) పెరిడో

31. బంగాళదుంప శాస్త్రీయ నామం?
1) సోలనం ట్యూబరోజం
2) లైకోపర్సికం ఎస్కులెంటం
3) ఆలియం సెఫా
4) మొమోర్డికా కరన్షియా

32. క్యాబేజీ ఒక రూపాంతరం చెందిన ....
1) కాండం 2) కోరకం
3) పుష్పం 4) పత్రం

33. చెరకు ఎర్రకుళ్లు తెగులుకు కారణం?
1) బ్యాక్టీరియా 2) వైరస్
3) నెమటోడ్ 4) శిలీంధ్రం

34. సల్ఫర్‌ను కలిగి ఉన్న అమైనో ఆమ్లం?
1) మిథియోనిన్ 2) అలనిన్
3) వాలిన్ 4) సీరైన్

35. కీటకాహార మొక్కలు ఏ ఖనిజ లోపం ఉన్న నేలలో పెరుగుతాయి?
1) ఇనుము 2) నత్రజని
3) ఫాస్ఫరస్ 4) జింక్

36. అంతరిక్షయానంలో ఆక్సిజన్ కోసం వినియోగించే శైవలం?
1) క్లోరెల్లా 2) లామినేరియా
3) కాండ్రస్ 4) జెలీడియం

37. గుజరాత్ రాష్ట్ర జంతువు?
1) ఆసియా పులి 2) ఏనుగు
3) దుప్పి 4) ఆసియా సింహం

38. అతి తక్కువ గర్భావధి కాలం గల జంతువు?
1) ఎలుక 2) అపోజం
3) ఉడుత 4) కుందేలు

39. అత్యధిక గర్భావధి కాలం గల జంతువు?
1) ఏనుగు 2) ఒంటె
3) ఖడ్గమృగం 4) జిరాఫీ

40. గొర్రె శాస్త్రీయ నామం?
1) బాస్ ఇండికస్ 2) బొవిడె ఓవిస్
3) హిప్పోపొటామస్
4) బ్యుబాలస్ బ్యుబాలస్

41. జలచర్మ క్షీరదాల చర్మం కింద ఉండే కొవ్వు పొర?
1) ఫోమ్ 2) బ్లబ్బర్
3) మెలాన్ 4) మైలిన్

42. ఆమ్ల నేలల్లో పెరిగే మొక్కలను ఏమంటారు?
1) ఆక్సాలోఫైట్స్ 2) హాలోఫైట్స్
3) సామ్మోఫైట్స్ 4) ఎరిమోఫైట్స్

43. బర్రె పాలతో పోలిస్తే ఆవు పాలు కొద్దిగా పసుపు రంగులో ఉండటానికి కారణం?
1) కోబాలమిన్ 2) నియాసిన్
3) థయామిన్ 4) రైబోఫ్లావిన్

44. జాతీయ పక్షి నెమలి జన్యు క్రమాన్ని ఇటీవల ఆవిష్కరించిన సంస్థ?
1) ఐఐఎస్ఈఆర్– భోపాల్
2) ఐఐసీటీ– హైదరాబాద్
3) సీసీఎంబీ– హైదరాబాద్
4) సీడీఎఫ్‌డీ– హైదరాబాద్

45. ఐఐఎస్ఈఆర్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్) వారు నెమలి జన్యు క్రమాన్ని ఇటీవల ఆవిష్కరించారు. వారి ప్రకారం నెమలిలోని జన్యువులు, డీఎన్ఏ జతల సంఖ్య వరుసగా ఎంత?
1) 15970 జన్యువులు, 110 కోట్ల డీఎన్ఏ జతలు
2) 14520 జన్యువులు, 151 కోట్ల డీఎన్ఏ జతలు
3) 159 జన్యువులు, 1512 డీఎన్ఏ జతలు
4) 1352 జన్యువులు, 134 డీఎన్ఏ జతలు

46. ఇటీవల నిర్వహించిన జాతీయ జంతు గణన ప్రకారం తెలంగాణలో ఎన్ని పులులు, చిరుతలు ఉన్నట్లు అంచనా వేశారు?
1) 17 పులులు, 19 చిరుతలు
2) 17 పులులు, 125 చిరుతలు
3) 19 పులులు, 17 చిరుతలు
4) 19 పులులు, 125 చిరుతలు

47. పుష్పాల స్థానంలో శంకులు (కోన్స్) ఉండే మొక్కలు?
1) ఆవృత బీజాలు 2) వివృత బీజాలు
3) టెరిడోఫైటా 4) బ్రయోఫైటా

48. బంగారం నిల్వలకు జీవ సూచిక మొక్క ఏది?
1) ఈక్విజిటం 2) కారా
3) వాచీరియా 4) ఎక్టోకార్పస్

49. కింది వాటిలో భిన్నమైనది?
1) కొబ్బరి 2) గోధుమ
3) జొన్న 4) కంది

50. కింది వాటిలో ఏకదళ బీజ మొక్క?
1) కొబ్బరి 2) కంది
3) శనగ 4) వేరుశనగ

51. ఊత వేర్లను కలిగి లేని మొక్క కింది వాటిలో ఏది?
1) చెరకు 2) జొన్న
3) మొక్కజొన్న 4) మర్రి

52. బొడిపె వేర్లను కలిగి ఉండే మొక్క/మొక్కలు?
1) వేరుశనగ 2) కంది
3) మినుము 4) పైవన్నీ

53. పిల్ల జీవులకు నేరుగా జన్మనిచ్చే సరీసృపం?
1) రక్తపింజర 2) ఊసరవెల్లి
3) ఉడత 4) రాచనాగు

54. కింది వాటిలో భిన్నమైనది
1) ఎలుక 2) ఉడత
3) ఊసరవెల్లి 4) పంది

55. కింది వాటిలో భిన్నమైనది?
1) సొర చేప 2) మొసలి
3) బల్లి 4) నీరుకంటి పాము

56. గూడును నిర్మించుకునే ఏకైక సర్పం?
1) రాచ నాగు 2) ప్రవాళ సర్పం
3) నాగు పాము 4) కొండ చిలువ

57. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?
1) పాంథెరా టైగ్రిస్– పులి
2) పాంథెరా లియో పెరిస్కా– సింహం
3) పాంథెరా పార్డస్– చిరుత పులి
4) పైవన్నీ

58. మలేరియా అనే పదానికి అర్థం?
1) చెడు గాలి 2) జ్వరం
3) విష స్వభావం 4) ఉష్ణం

59. కింది వాటిలో చిరు ధాన్యం?
1) జొన్న 2) కంది
3) మినుములు 4) పెసళ్లు

60. సజ్జలు, రాగులు, కొర్రలు, జొన్నలు అనేవి?
1) ప్రధాన ధాన్యాలు 2) చిరుధాన్యాలు
3) పప్పుధాన్యాలు 4) పైవన్నీ

61. కింది వాటిలో ఉష్ణమండల ఫలం ఏది?
1) జామ 2) ఆపిల్
3) ద్రాక్ష 4) పియర్

62. బ్లాక్ గ్రామ్, గ్రీన్ గ్రామ్ అనేవి?
1) పప్పుధాన్యాలు 2) చిరుధాన్యాలు
3) ప్రధాన ధాన్యాలు 4) ఏదీకాదు

63. పత్రంలో ఔషధ గుణాలు కలిగిన మొక్క/ మొక్కలు?
1) సర్పగంధ 2) అశోక వృక్షం
3) సింకోనా 4) జట్రోఫా

64. కాండంలో ఔషధ గుణాలున్న మొక్క కింది వాటిలో?
1) వెల్లుల్లి 2) బెల్లడోనా
3) కలబంద 4) తులసి

## సమాధానాలు

1-1, 2-2, 3-1, 4-1, 5-3,
6-1, 7-2, 8-3, 9-1, 10-1,
11-1, 12-4, 13-3, 14-3, 15-3,
16-1, 17-2, 18-2, 19-2, 20-1,
21-3, 22-2, 23-2, 24-1, 25-4,
26-2, 27-4, 28-2, 29-2, 30-1,
31-1, 32-2, 33-4, 34-1, 35-2,
36-1, 37-4, 38-2, 39-1, 40-2,
41-2, 42-1, 43-4, 44-1, 45-1,
46-2, 47-2, 48-1, 49-4, 50-1,
51-4, 52-4, 53-1, 54-3, 55-1,
56-1, 57-4, 58-1, 59-1, 60-2,
61-1, 62-1, 63-4, 64-1.

**డాక్టర్ మోదాల మల్లేష్**
విషయ నిపుణులు
పాలెం, నకిరేకల్, నల్లగొండ
9989535675



## Scholarships

**Scholarship Name :** **Western Digital Scholarship Program 2024-25**

**Description**: A CSR initiative by Western Digital aimed at supporting and empowering PWD and trans gender students pursuing STEM courses across India.

**Eligibility:** PWD and transgender students pursuing graduation, post graduation, and PhD programs in STEM-related fields are eligible to apply. Applicants must have secured a minimum of 50% marks in Class 12 or their previous semester or preceding class. Open to students across India. Children of employees of Western Digital and Buddy4Study are ineligible.

**Prizes & Rewards:** Up to ₹75,000 scholarship

**Last Date to Apply:** 27-11-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/WDSP1

